తెలుగు దినపత్రిక

# డైలీ రిపోర్ట్

DAILY REPORT




సంపుటి: 1 సంచిక: 74 పేజీలు: 4 ఎడిటర్ : బక్క రవీందర్ ప్రచురణ: హైదరాబాద్ శనివారం 19 -10-2024 వెల: 5/రూ -



# ఇల్లెందులో జర్నలిస్టుపై దాడి..



## పరిస్థితి విషమం

భద్రాద్రి కొత్త గూడెం ,అక్టోబర్ 18(డైలీ రిపోర్ట్): భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో దారుణం జరిగింది. ఇల్లెందు మండలం జగదాంబ గుంపు సమీపంలో జర్నలిస్టు నిట్టా సుదర్శన్(ఆదాబ్ రిపోర్టర్)పై గురువారం రాత్రి కొంతమంది దుండగులు హత్యాయత్నానికి పాల్పడ్డారు. రాత్రి సమయంలో కాపుకాసి మారణాయుధాలతో తీవ్రంగా దాడి చేశారు.దాడి గురించి సమాచారం అందగానే పోలీసులు ఘటనాస్థలికి వెళ్లి పరిశీలించారు. రక్తపు మడుగులో పడి ఉన్న సుదర్శన్‌ను సీఐ బత్తుల సత్యనారాయణ ఇల్లెందు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. అనంతరం మెరుగైన చికిత్స కోసం ఖమ్మంలోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం అతని పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. తనపై వంశీ, ప్రేమ్ మరికొందరు దాడి చేసినట్లు నిట్ట సుదర్శన్ పోలీసులకు తెలిపినట్లు సమాచారం. కాగా, ఇల్లెందుకు చెందిన పలువురు రౌడీ షీటర్లు, నాయకులతో తనకు ప్రాణహాని ఉందని నిట్ట సుదర్శన్ పలుమార్లు పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలుస్తోంది.

# క్రమ-శిక్షణతో మెలగాల్సిందే..



క్యాడర్ కష్టం వల్లే ఈ విజయం.. వారికి అండగా నిలవాల్సిందే: బాబు

వైసీపీ తరహా దందాలు చేయొద్దు.. ప్రభుత్వానికి చెడ్డపేరు తేవొద్దు

ఎప్పటికప్పుడు దిద్దుబాటుకు పంచ సభ్య కమిటీ ఏర్పాటు

పనితీరుపై ప్రజాభిప్రాయ సేకరణ

కూటమి ప్రభుత్వంలో కక్ష సాధింపు చర్యలుండవు

కానీ... తప్పుచేసినవారిని వదిలిపెట్టం: సీఎం చంద్రబాబు

2లో

అమరావతి: 'కట్టుతప్పద్దు. క్రమశిక్షణ మరవొద్దు' అని టీడీపీ ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, ఇతర ముఖ్య నేతలకు ఆ పార్టీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ఇసుక, మద్యం, ఇతర దందాల్లో జోక్యం చేసుకోవద్దని సూటిగా చెప్పారు. శుక్రవారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్టీ జోనల్, ప్రాంతీయ ఇన్‌చార్జులతో



## మియాపూర్‌లో చిరుత..

భయాందోళనలో స్థానికులు

2లో

## రోడ్డెక్కిన గ్రూప్-1 అభ్యర్థులు

హైదరాబాద్ నగరంలో పెద్దఎత్తున ఆందోళన

ర్యాలీలను అడ్డుకొని లాఠీలు ఝుళిపించిన పోలీసులు



# స్కిల్స్ వర్సిటీకి వంద కోట్లు


అదానీ ఫౌండేషన్ భారీ విరాళం

సీఎం రేవంత్‌కు చెక్కు ఇచ్చిన గౌతమ్ అదానీ

వర్సిటీకి తమ సహకారం ఉంటుందని హామీ

వర్సిటీ ప్రకటించాక భారీ కార్పొరేట్ విరాళం ఇదే

500 కోట్ల కార్పస్ లక్ష్యంగా పెట్టుకున్న సర్కారు



హైదరాబాద్: రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్మాత్మక ప్రాజెక్టు యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీకి భారీ విరాళం అందింది. దానికి అదానీ ఫౌండేషన్ రూ. 100 కోట్ల విరాళాన్ని అందించింది.

## చాలెంజ్ చేస్తున్నా..

# వస్తా పద

సీఎం రేవంత్‌రెడ్డి సవాల్‌ను స్వీకరించిన హరీశ్‌రావు

నేటి ఉదయం 9 గంటలకు స్వయంగా మీ ఇంటికి వస్తా

మూసీ, ప్రాజెక్టుల నిర్వాసితుల వద్దకు వెళ్లేందుకు సిద్ధం

ఫోర్త్ సిటీ పేరిట రియల్ ఎస్టేట్ వ్యాపారం



హైదరాబాద్: 'రేవంత్.. నేను చాలెంజ్ చేస్తున్నా. సెక్యూరిటీ లేకుండా వస్తా అన్నావు కదా.

# బాల్యవివాహం సామాజిక దురాచారం

వ్యక్తిగత చట్టాలు..

బాల్యవివాహ నిరోధక చట్టాన్ని అడ్డుకోజాలవు

సుప్రీం స్పష్టీకరణ.. మార్గదర్శకాల జారీ

చట్టం అమలుకు జిల్లా స్థాయిలో ప్రత్యేక అధికారులు, పోలీసు విభాగం

మూడు నెలలకోమారు సర్వే





2లో

## వయనాడ్‌లో బీజేపీ అభ్యర్థి ఖుష్బూ!

# క్రమశిక్షణతో మెలగాల్సిందే..

(మొదటి పేజీ తరువాయి)

చంద్రబాబు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. గతంలో వైసీపీ పాలకులు పాల్పడిన దందాల జోలికి వెళ్లవద్దని హెచ్చరించారు. "ఇసుక విషయంలో ఎమ్మెల్యేలు, పార్టీ నేతలు వేలు పెట్టవద్దు. తప్పు చేస్తే ఎవరినీ ఉపేక్షించవద్దని అధికారులకు స్పష్టంగా చెప్పాను. ఇసుక విధానం సక్రమంగా అమలు కాకపోతే అధికారులను కూడా బాధ్యులను చేస్తాను. మద్యం విషయంలో కూడా ఎవరూ జోక్యం చేసుకోవద్దు" అని సూటిగా చెప్పారు. వారసత్వంగా వస్తున్న మద్యం వ్యాపారం చేసుకుంటే ఏమీ కాదని.. కానీ ఇతరులు జోక్యం చేసుకుంటే పార్టీ ప్రతిష్ఠ దెబ్బతింటుందని స్పష్టం చేశారు. దారి తప్పుతున్న పార్టీ ఎమ్మెల్యేలను ఎప్పటికప్పుడు గుర్తించి, వారిని హెచ్చరించేందుకు పార్టీపరంగా పంచ సభ్య కమిటీ వేస్తున్నట్లు చంద్రబాబు ప్రకటించినట్లు తెలిసింది. విశ్వసనీయ సమాచారం ప్రకారం... "వైసీపీ ప్రభుత్వంలో జరిగిన అరాచకాలను ప్రజలు నిరసించారు. ఘోర పరాజయం పాలైనవాళ్లు మనకు ఆదర్శం కాదు. వాళ్ళ మాదిరిగా ఉండాలని మనం అనుకోవద్దు. పంచ సభ్య కమిటీ నుంచి మీకు పిలుపు వచ్చిందంటే మీరు గీత దాటినట్లు లెక్క. మీరు ఏం తప్పులు చేశారో... చేస్తున్నారో ఆ కమిటీ మీకు చెబుతుంది. దిద్దుకోవాలని సూచిస్తుంది. అప్పటికీ మార్పు రాకపోతే తర్వాత నేను పిలవాల్సి వస్తుంది. అప్పటికీ మార్పు రాకపోతే ఆ తర్వాత చర్యలు తీవ్రంగా ఉంటాయి. ఉన్నది ఉన్నట్లు మాట్లాడటానికే నేను ఇక్కడకు వచ్చాను" అని చంద్రబాబు తేల్చి చెప్పారు. "నా నుంచి మీరు చాలా ఆశిస్తున్నారు. మీ పనితీరు బాగుండి మీకు మంచి పేరు వస్తే మీ గురించి నేను ఆలోచిస్తాను. కొత్తగా ఎమ్మెల్యేలు అయిన వారికి... సీనియర్లకు అందరికీ ఇదే వర్తిస్తుంది" అని చంద్రబాబు పేర్కొన్నారు. చాలా మంది పనితీరులో ఇంకా మార్పు రావాల్సి ఉందని తెలిపారు.

**అరాచకం నుంచి అభివృద్ధి దిశగా...**

రాష్ట్రంలో ఐదేళ్లు అరాచకం జరిగిందని, అందరూ బాధలు పడ్డారని చంద్రబాబు పేర్కొన్నారు. "నన్ను కూడా జైలులో పెట్టారు. ఆ సమయంలో పవన్ కల్యాణ్ నన్ను కలిసిన అనంతరం కలిసి పోటీ చేస్తామని ప్రకటించారు. బీజేపీ కూడా కలిసి పోటీ చేయడానికి ముందుకొచ్చింది. ఎన్నికల్లో పొలిటికల్- సోషల్ రీఇంజనీరింగ్ చేశాం. టీడీపీకి అండగా ఉన్న బీసీలకు ప్రాధాన్యమిచ్చాం. ఒక్కసారి కూడా అసెంబ్లీకి రాని వర్గాలకు ప్రాధాన్యమిచ్చి సీట్లు ఇచ్చాం. పార్టీని నమ్ముకున్న వారికి కూడా పొత్తు వల్ల సీట్లు ఇవ్వలేకపోయాం. టీడీపీకి కొన్ని కుటుంబాలు అంకితమయ్యా యి. ప్రాణాలకు పణంగా పెట్టి పార్టీ కోసం పనిచేశారు. గత ఐదేళ్లలో కార్యకర్తలు అన్ని విధాలా నష్టపోయారు. రాజకీయాల్లో ఎప్పుడూ చూడని విధంగా గత పాలకులు కక్ష సాధింపులకు పాల్పడ్డారు. పార్టీ కార్యకర్తల ఆస్తులు, ఆదాయ వనరులు నాశనం చేశారు. మన ప్రభుత్వంలో పనులు చేసిన వారికి బిల్లులు ఇవ్వకుండా విజిలెన్స్ విచారణ పేరిట నిలిపేశారు. ఇలాంటి ఇబ్బందులు ఎప్పుడూ చూడలేదు. అయితే వైసీపీ ప్రభుత్వ దౌర్జన్యాలు, బెదిరింపులకు తట్టుకుని నిలదొక్కుకున్నాం. ఎదిరించాం.. కార్యకర్తలకు అండగా ఉన్నాం. మనం అధికారంలోకి వచ్చిన తర్వాత రూ.259 కోట్లు నీరు-చెట్టు, రూ.500 కోట్లు ఉపాధిలో పెండింగ్ బిల్లులు చెల్లించాం. కార్యకర్తలకు న్యాయం చేస్తేనే వారు మనకు అండగా ఉంటారు. ఎవరికి ఏ సమస్య వచ్చినా దానికి పరిష్కార మార్గం చూపాల్సిన బాధ్యత మనపై ఉంది" అని తెలిపారు. గత పాలకులు కేంద్రం ఇచ్చిన నిధులు దారి మళ్లించారని, ఇప్పుడు నిధులు అడుగుతుంటే గతంలో ఇచ్చిన నిధులకు యూసీలు అడుగుతున్నారని తెలిపారు. పంచాయతీలకు ఇవ్వాల్సిన రూ.990 కోట్లు మళ్లించారని.. దీంతో రూ. 1,200 కోట్లు కేంద్రం నుంచి రాకుండా పోయాయని చెప్పారు. మనం వచ్చాక 990 కోట్లు చెల్లించడంతో ఇప్పుడు రూ.1,200 కోట్లు పంచాయతీలకు రాబోతున్నాయన్నారు. ఇంకా ఏమన్నారంటే.. విజయవాడలో వరదల సమయంలో రాత్రింబవళ్లూ పనిచేశామని చంద్రబాబు తెలిపారు. గత ప్రభుత్వం చేసిన తప్పిదాలతో ఈ వరద వచ్చిందన్నారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన పిలుపుతో స్వచ్ఛందంగా రూ.450 కోట్లపైన విరాళాలను ప్రజలు అందించారన్నారు. "ఎప్పుడూ వరదలు వచ్చినా బాధితులకు వెయ్యి లేదా రూ.2 వేలు ఇచ్చేవారు.

# స్కిల్స్ వర్సిటీకి వంద కోట్లు

(మొదటి పేజీ తరువాయి)

ప్రముఖ పారిశ్రామికవేత్త, అదానీ గ్రూప్ చైర్మన్ గౌతమ్ అదానీ శుక్రవారం సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి ఈ మేరకు చెక్ అందించారు. ప్రభుత్వం నెలకొల్పనున్న స్కిల్స్ యూనివర్సిటీకి తమ గ్రూప్ సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు. స్కిల్స్ వర్సిటీని ప్రకటించిన తర్వాత కార్పొరేట్ కంపెనీల నుంచి అందిన అతి పెద్ద విరాళం ఇదే. రాష్ట్రంలో యువతకు నైపుణ్య శిక్షణ అందించి ఉపాధి అవకాశాలు పెంచాలన్న లక్ష్యంతో స్కిల్స్ వర్సిటీని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించిన విషయం తెలిసిందే. %రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలం మీర్‌ఖాన్‌పేటలో 150 ఎకరాల్లో ఏర్పాటు కానున్న వర్సిటీకి ఆగస్టు ఒకటో తేదీన శంకుస్థాపన చేశారు. ప్రముఖ పారిశ్రామికవేత్త, మహీంద్రా గ్రూప్ చైర్మన్ ఆనంద్ మహీంద్రాను దీనికి చైర్మన్‌గా నియమించారు. వర్సిటీ నిర్వహణ పూర్తి బాధ్యతలను మీపైనే పెడుతున్నామని గత నెల 19న నిర్వహించిన వర్సిటీ తొలి బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ల సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి.. ఆనంద్ మహీంద్రాను ఉద్దేశించి స్పష్టం చేశారు. రాష్ట్ర యువతకు అంతర్జాతీయ స్థాయి నైపుణ్యాలను పెంపొందించడమే ప్రభుత్వ లక్ష్యమని వివరించారు. వర్సిటీకి భవిష్యత్తులోనూ నిధుల సమస్య రాకూడదన్న లక్ష్యంతో రూ.500 కోట్లతో ప్రత్యేకంగా కార్పస్ ఫండ్ ఏర్పాటు చేయాలని సీఎం ఇప్పటికే నిర్ణయించారు. ఇందుకు ఆర్థిక సహకారం అందించాలని కార్పొరేట్ కంపెనీలను కోరారు. రాష్ట్ర ప్రభుత్వ వాటాగా రూ.100 కోట్లను తొలి బోర్డ్ మీటింగులోనే సీఎం రేవంత్ ప్రకటించారు. ఆ సమావేశంలోనే పలువురు పారిశ్రామికవేత్తలు కూడా తమ వంతు విరాళాలు ప్రకటించారు కూడా. తాజాగా అదానీ ఫౌండేషన్ రూ.100 కోట్లను అందించింది. ఈ నేపథ్యంలోనే వర్సిటీలో భాగస్వామ్యం అవుతున్న కార్పొరేట్ కంపెనీలు సైతం భారీ విరాళాలను ప్రకటించే అవకాశాలున్నాయి. వర్సిటీ తొలి బ్యాచ్ నవంబరు నాలుగో తేదీ నుంచి ప్రారంభం కానుంది.

# చాలెంజ్ చేస్తున్నా.. వస్తా పద

పోదాం పదా..డేట్, టైమ్ మీరే చెప్పండి. నేను కారు డ్రైవ్ చేస్తా. మీరు నేను పోదాం. లేదంటే నేను రేపు 9 గంటలకు మీ ఇంటికి వస్తా. ముందు మూసీ బాధితులను కలిసిన తర్వాత మల్లన్నసాగర్, కొండపోచమ్మసాగర్, రంగనాయకసాగర్ కట్ట మీదకు వెళ్లి నిర్వాసితులతో మాట్లాడుదాం. సిగ్గు లేకుండా మాట్లాడుతున్నావు. 2013 చట్టానికి మించిన ప్రయోజనాలు మల్లన్నసాగర్ నిర్వాసితులకు ఇచ్చాం 'అంటూ సీఎం రేవంత్‌రెడ్డి గురువారం చేసిన సవాల్‌పై మాజీమంత్రి టి.హరీశ్‌రావు ఘాటుగా స్పందించారు.'మూసీ ఫ్రంట్ పేరిట రూ.లక్షన్నర కోట్లతో సుందరీకరణ, పునరుజ్జీవం చేస్తామని ప్రజల మధ్య ప్రకటించిన సీఎం రేవంత్ అలా ఎవరు అన్నారంటూ మాట మారుస్తున్నాడు. మెగాస్టార్లు సూపర్‌స్టార్లను మించి నటిస్తున్నాడు. శత్రుదేశాల మీద దాడి చేసినట్టుగా పేదల ఇళ్లపై జరుగుతున్న కూల్చివేతలను ప్రశ్నిస్తే మల్లన్నసాగర్ నిర్వాసితుల గురించి మాట్లాడుతున్నాడు'అని చెప్పారు. తెలంగాణభవన్‌లో మాజీ మంత్రులు కొప్పుల ఈశ్వర్, శ్రీనివాస్‌గౌడ్, వేముల ప్రశాంత్‌రెడ్డి, ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్, నాయకులు పి.కార్తీక్‌రెడ్డి, దేవీప్రసాద్‌తో కలిసి హరీశ్‌రావు శుక్రవారం మీడియాతో మాట్లాడారు. 'ఎన్నికల హామీలను విస్మరించి సీఎం పదవి స్థాయిని దిగజార్చేలా రేవంత్ మాట్లాడుతున్నారు. హైదరాబాద్‌తోపాటు అనేక నగరాల మీదుగా అనేక నదులు ప్రవహిస్తున్నాయనే జ్ఞానం లేదు. మల్లన్నసాగర్ నిర్వాసితులకు 4వేల ఇళ్లు ఇవ్వడంతోపాటు 2013 భూసేకరణ చట్టంలో పేర్కొన్న పరిహారం కంటే ఎక్కువే ఇచ్చాం. (పునరావాసకాలనీ ఫొటో చూపిస్తూ).. మూసీ తలంలో ఉన్న ఇళ్లు కూల్చి బాధితులకు పరిహారం ఇవ్వకుండా కాంగ్రెస్ ప్రభుత్వం అన్యాయం చేస్తోంది. డీపీఆర్, పర్యావరణ అనుమతులు లేకుండానే ప్రాజెక్టు పేరిట ఇల్లు కూల్చే అధికారం లేదు. నదితలంలో ఉన్న నిర్వాసితులకు కూడా 2013 భూ సేకరణ చట్టాన్ని వర్తింపచేయాలి.మూసీ రివర్‌ఫ్రంట్ పేరిట ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టెక్నాలజీతో తయారు చేసిన వీడియోలు చూపుతూ రేవంత్ స్టంట్లు చేస్తున్నాడు. బీఆర్ఎస్ పాలనలో 31 ఎస్టీపీలతో మూసీ పునరుజ్జీవంకు ప్రయత్నాలు చేశాం. కొండపోచమ్మ సాగర్ నుంచి గోదావరి జలాలను మూసీకి తరలించేలా వ్యాప్కోస్ సంస్థ డీపీఆర్ కూడా ఇచ్చింది. కానీ మల్లన్నసాగర్‌కు ప్లాన్ మార్చి కాంట్రాక్టర్లకు రూ.4వేలు లాభం చేసేలా రేవంత్ కుట్ర పన్నాడు. ఫార్మాసిటీ కోసం సేకరించిన 13 వేల ఎకరాల భూమిలో ఫోర్త్‌సిటీ పేరిట రియల్ ఎస్టేట్ వ్యాపారం చేయాలని అనుకుంటున్నాడు. ఫార్మాసిటీతో కాలుష్యాన్ని తగ్గించి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెంచడంతోపాటు మూసీ పునరుజ్జీవం కూడా సాధ్యమవుతుంది. సబర్మతి నది తరహాలో గైడ్‌వాల్ నిర్మించి వరదలు నివారించొచ్చు.

# బాల్యవివాహం సామాజిక దురాచారం

(మొదటి పేజీ తరువాయి)

న్యూఢిల్లీ: బాల్య వివాహం ఓ సామాజిక దురాచారమని, పర్సనల్ చట్టాలు, వాటిలోని సంప్రదాయాలు బాల్య వివాహ నిరోధక చట్టాన్ని అడ్డుకోజాలవని సుప్రీంకోర్టు పేర్కొంది. మైనర్‌గా ఉన్నప్పుడే వివాహం చేయటం వల్ల తనకు నచ్చిన జీవిత భాగస్వామిని ఎంచుకునే అవకాశం సదరు వ్యక్తులు కోల్పోతారని గుర్తు చేసింది. బాల్య వివాహ నిరోధక చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేసేలా ఆదేశాలు జారీ చేయాలని కోరుతూ 'సేవ' అనే స్వచ్ఛందసంస్థ దాఖలు చేసిన ప్రజాప్రయోజన వ్యాజ్యం (పిల్)పై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ చంద్రచూడ్, జస్టిస్ జేబీ పార్థివాలా, జస్టిస్ మనోజ్‌మిశ్రాలతో కూడిన ధర్మాసనం శుక్రవారం విచారణ జరిపి 141 పేజీల తీర్పును వెలువరించింది.బాల్య వివాహాల నిరోధానికి తొమ్మిది శీర్షికల కింద పలు మార్గదర్శకాలను కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలకు, కేంద్రపాలిత ప్రాంతాలకు, సంబంధిత ప్రభుత్వ సంస్థలకు ఈ తీర్పులో సుప్రీంకోర్టు జారీ చేసింది. బాల్య వివాహ నిరోధక చట్టం అమలుకు జిల్లా స్థాయిలో ప్రత్యేకంగా కొందరు అధికారులను నియమించాలని, వారికి ఇతర బాధ్యతలేవీ అప్పగించకూడదని ఈ మార్గదర్శకాల్లో సుప్రీంకోర్టు తెలిపింది. చట్టం అమలు తీరుపై మూడునెలలకోమారు సర్వే నిర్వహించాలని నిర్దేశించింది.జిల్లా స్థాయిలో బాల్యవివాహాలను నిరోధించే బాధ్యత ఆయా జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు తీసుకోవాలని పేర్కొంది. అంతేగాక, ఒక ప్రత్యేక పోలీసు విభాగాన్ని కూడా ఏర్పాటు చేయాలని ఆదేశించింది. బాల్యవివాహ ఘటనలపై న్యాయమూర్తులు కూడా సుమోటోగా తీసుకొని ఆదేశాలు జారీ చేయాలని తెలిపింది.

# వయనాడ్‌లో బీజేపీ అభ్యర్థి ఖుష్బూ!

న్యూఢిల్లీ: వయనాడ్ లోక్‌సభ నియోజకవర్గానికి జరిగే ఉప ఎన్నికలో తమ పార్టీ తరఫున సినీనటి ఖుష్బూ సుందర్‌ను బరిలోకి దింపాలని బీజేపీ అధిష్టానం యోచిస్తోందని తెలుస్తోంది. పార్టీ తరఫున పోటీలో నిలిపే అభ్యర్థుల షార్ట్‌లిస్ట్‌లో ఖుష్బూ పేరును సైతం చేర్చినట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. కాంగ్రెస్ అభ్యర్థి ప్రియాంకగాంధీకి ఖుష్బూ అయితేనే గట్టిపోటీ ఇవ్వగలరనే భావన వ్యక్తమవుతోంది. దవయనాడ్‌లో వచ్చే నెల 13న పోలింగ్ జరగనుంది. పార్టీ సీనియర్లయిన ఎంటీ రమేశ్, శోభా సురేంద్రన్, ఏపీ అబ్దుల్లా కుట్టి, షాన్ జార్జ్ పేర్లను బీజేపీ తీవ్రంగా పరిశీలిస్తోంది. ఈ కసరత్తు కొలిక్కి వస్తున్న వేళ ఖుష్బూ పేరు తెరపైకి వచ్చింది. నిజానికి ఖుష్బూ 2010లో డీఎంకేలో చేరి, అనంతరం 2014లో కాంగ్రెస్‌లో చేరారు. పార్టీ జాతీయ అధికార ప్రతినిధిగా పనిచేశారు. అనంతరం 2021లో కాంగ్రెస్‌ను వీడి తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలకు ముందు బీజేపీలో చేరారు. ఆమె ప్రస్తుతం బీజేపీ తమిళనాడు యూనిట్‌లో భాగంగా ఉన్నారు. తమిళనాడు నేపథ్యం ఉన్న ఆమెను వయనాడ్‌లో పోటీకి నిలిపే విషయమై బీజేపీ అగ్ర నాయకత్వం రాష్ట్ర పార్టీ నేతల అభిప్రాయాలను సేకరిస్తోంది. రాష్ట్ర శాఖ తెలిపే అభిప్రాయం మేరకు అభ్యర్థిత్వంపై పార్టీ తుది నిర్ణయం తీసుకోనుంది. ఒకట్రెండు రోజుల్లోనే పార్టీ అభ్యర్థిని ప్రకటించనుంది.




## "శక్తి అభియాన్" జాతీయ కార్యవర్గ సమావేశంలో
# పాల్గొన్న ఆత్రం సుగుణక్క

### నిజమైన మార్పును సృష్టించాలనే ఉద్దేశ్యంతో ఉన్న మహిళలు 'శక్తి అభియాన్'లో చేరాలి:రాహుల్ గాంధీ

**ఆదిలాబాద్ జిల్లా డైలీ రిపోర్ట్ బ్యూరో:** కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ అధ్యక్షతన శుక్రవారం ఢిల్లీలోని జవహర్ భవన్ లో "శక్తి అభియాన్" జాతీయ కార్యవర్గ సమావేశం జరిగింది.ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ పార్లమెంట్ ఇంచార్జీ,ఇందిరా ఫెలోషిప్ ఉమ్మడి జిల్లా యూనిట్ ఇంచార్జ్ ఆత్రం సుగుణక్క,వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన ఇందిరా ఫెలోషిప్ సభ్యులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాహుల్ గాంధీ మాట్లాడుతూ మహిళలకు సాధికారత కల్పించడం,రాజకీయాల్లో వారికి సరైన ప్రాతినిధ్యం కల్పించడం, సమానత్వం మరియు మార్పు వైపు మార్గం సుగమం చేయడం లక్ష్యంగా భారతీయ యువజన కాంగ్రెస్ నేతృత్వంలోని "శక్తి అభియాన్",ఇందిరా ఫెలోషిప్ పని చేస్తుందని తెలిపారు.ఒక సంవత్సరం క్రితం,మేము రాజకీయాల్లో మహిళల గొంతులను పెంపొందించే లక్ష్యంతో 'ఇందిరా ఫెలోషిప్'ని ప్రారంభించామని తెలిపారు.నిజమైన మార్పును సృష్టించాలనే ఉద్దేశ్యంతో ఉన్న మహిళలు 'శక్తి అభియాన్'లో చేరాలని కోరారు.

### మోకిలా తండా అంగన్వాడి కేంద్రంలోలిచిన్నారులకు లిస్పోర్ట్స్ డ్రెస్సెస్ మరియు పలకలు గ్రామ యువజన నాయకుడైన కేతావత్ లింబియా నాయక్ అందించడం జరిగింది.




**శంకర్పల్లి అక్టోబర్ 18:(డైలీ రిపోర్ట్):** ఈ సందర్భంగా లింబియా నాయక్ మాట్లాడుతూ పాఠశాలకు, అంగన్వాడి కేంద్రానికి అవసరమైన అన్ని విద్యాసంబంధ సామాగ్రిని సమకూర్చడంలో ముందుంటానని తెలియజేశాడు.విద్యార్థులకు చిన్నతనం నుండే పరిసరాల గురించి, వ్యక్తిగత పరిశుభ్రత గురించి అవగాహన కలిగించాలని తెలియజేశారు. తద్వారా చిన్నారుల్లో శారీరక మానసిక వికాసం పెంపొంది మంచి విద్యను పొందడానికి అవకాశం ఉంటుందన్నారు అంగన్వాడి కేంద్రంలో పూర్వ శిశు విద్యలో,పాటలు, కళలు, ఆటలలో మంచి ప్రావీణ్యం పొందితే వారు పాఠశాలకు వెళ్ళాక చాలా చురుకుగా ఉండడానికి అంగన్వాడి కేంద్రాలు దోహదపడతాయన్నారు.ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాములు, ఉపాధ్యాయులు శివకుమార్,భక్తప్ప మరియు అంగన్వాడి ఉపాధ్యాయురాలు మంగమ్మ గ్రామ యువజనులు శ్రీను నాయక్ తదితరులు పాల్గొన్నారు

# రోడ్డెక్కిన గ్రూప్-1 అభ్యర్థులు

(మొదటి పేజీ తరువాయి)

హైదరాబాద్: మెయిన్స్ పరీక్ష వాయిదా వేయాలని, జీఓ నంబర్ 29 రద్దు చే యాలని డిమాండ్ చేస్తూ గ్రూప్%-%1 అభ్యర్థులు శుక్రవారం మరోసారి నిరసనలకు దిగారు. విద్యార్థులు పెద్ద సంఖ్యలో ర్యాలీలు నిర్వహిస్తూ రావడంతో నగరంలోని అశోక్‌నగర్, గాన్యదీనగర్, ఆంధ్రా కేఫ్, జవహర్‌నగర్‌లలో రోడ్లు కిక్కిరిసిపోయాయి. భారీగా మోహరించిన పోలీసులు వారిని అడ్డుకున్నారు. అయితే అభ్యర్థులను అదుపు చేయడం వారికి కష్టతరంగా మారింది. చిక్కడపల్లి ఏసీపీ రమేష్ కుమార్, ఇన్‌స్పెక్టర్లు సీతయ్య, రాంబాబు, ఎస్ఐలు, సిబ్బంది లాఠీలకు పనిచెప్పారు.దీంతో విద్యార్థులు వీధుల్లోకి పరుగెత్తారు. పోలీసులు వారిని తరుముతూ వెళ్లి చెదరగొట్టారు. ఈ క్రమంలో కొందరికి గాయాలయ్యాయి. కొందరు అభ్యర్థులు సమీపంలోని దుకాణాలు, బేకరీల్లోకి, చాయ్ దుకాణాల్లోకి వెళ్లగా, పోలీసులు వాటిల్లోకి సైతం వెళ్లి బయటకు లాక్కొచ్చి పోలీస్‌స్టేషన్లకు తరలించారు. పరుగెత్తకుండా మొండికేసి బైఠాయించిన వారిని కూడా పోలీసులు అరెస్టు చేసి బేగంపేట పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా ఆందోళనకారులు, పోలీసులకు మధ్య వాగ్వాదం జరిగింది. లాఠీచార్జిపై గాన్యదీనగర్‌లోని ఎస్‌బీఐ బ్యాంకు, ఆంధ్రాకేఫ్ సమీపంలో, ఆర్టీసీక్రాస్‌రోడ్డు, ఇందిరాపార్కు రోడ్డులో నిరుద్యోగ అభ్యర్థులు నిరసనకు దిగగా.. బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు మహేందర్ ఇతర నేతలు మద్దతు పలికారు. అయితే పోలీసులు వారిని కూడా అదుపులోకి తీసుకున్నారు. గ్రూప్%-%1 పరీక్షల రీ షెడ్యూల్‌కు పట్టుపడుతున్న అభ్యర్థులకు కేంద్రమంత్రి బండిసంజయ్ మద్దతు ప్రకటించారు. శుక్రవారం పలువురు గ్రూప్%-%1 అ భ్యర్థులు కరీంనగర్‌లోని ఎంపీ కార్యాలయంలో బండిని కలిసి వినతిపత్రం సమర్పించారు.

# మియాపూర్‌లో చిరుత..

(మొదటి పేజీ తరువాయి)

హైదరాబాద్: అడవుల్లో ఉండే చిరుత భాగ్యనగరంలోకి ఎంటరైంది. శుక్రవారం(అక్టోబర్ 18)మియాపూర్ లో చిరుత సంచరించడం సంచలనం రేపింది. చిరుత సంచారంతో స్థానికులు భయాందోళనలకు గురయ్యారు. ఏకంగా మియాపూర్ మెట్రో స్టేషన్ వెనుక భాగంలో చిరుత సంచరించింది. స్థానికుల సమాచారంతో చిరుత సంచరించిన విషయం వెలుగులోకి వచ్చింది. దీంతో చిరుత కోసం పోలీసులు గాలిస్తున్నారు. చిరుత సంచరిస్తున్న వీడియోను స్థానికులు ఫోన్‌లో బంధించారు.

# పెద్ద ఎత్తున బంగారం స్వాధీనం

**అంత రాష్ట్ర గొలుసు దొంగ అరెస్టు**

**వ్యక్తులు అనుమానాస్పదంగా కనపడితే వెంటనే డయల్100 చేయండి**

**జిల్లా ఎస్పీ సుధీర్ రామ్ నాథ్ కెకన్ వెల్లడి**




మహబూబాబాద్ / కొత్తగూడ (డైలీ రిపోర్ట్): అంతరాష్ట్ర గొలుసు దొంగ ఆంగోత్ విక్రంను పట్టణ పోలీసులు అరెస్టు చేసినట్లు, భారీ ఎత్తున బంగారు స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా ఎస్పీ సుధీర్ రామ్ నాథ్ కెకన్ తెలిపారు. శుక్రవారం టౌన్ పోలీస్ స్టేషన్ కాన్ఫరెన్స్ హాలులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బయ్యారం కు చెందిన చైన్ స్నాచర్ ను మహబూబాబాద్ పోలీసులతో పాటు సీసీఎస్ పోలీసులు చాకచక్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. పలు చోట్ల దొంగతనాలు చేసి పట్టుబడ్డ నిందితుడి నుంచి 20.9 తులాల బంగారు వస్తువులు స్వాధీనం చేసుకోగా వీటి విలువ ,14,63లక్షలు ఉంటుందని ఎస్పీ తెలిపారు. అడిషనల్ ఎస్పీ చెన్నయ్య క్రైమ్ పర్యవేక్షణలో డీఎస్పీ ఎన్ తిరుపతిరావు ఆధ్వర్యంలో మానుకోట టౌన్ పోలీసులు, సీసీఎస్ పోలీసులు నాలుగు బృందాలుగా ఏర్పడి వాహనాలు తనిఖీ చేయుచుండగా స్తానిక ఇల్లందు రోడ్ ఆర్తి గార్డెన్ దగ్గరలో ఒక వ్యక్తి అనుమానస్పదంగా బయ్యారం వైపు నుండి హీరో స్పెండర్ బైకు పై వస్తూ పోలీసులను చూసి పారిపోయేందుకు ప్రయత్నించగా వెంబడించి పట్టుకుని విచారించగా డ్రిల్లింగ్ మిషన్ వర్కర్ జల్సాలకు అలవాటు పడి చైన్ స్నాచింగ్ లు వృత్తిగా చేసుకుని దొంగతనాలు చేస్తున్నట్లు ఎస్పీ పేర్కొన్నారు. దొంగిలించిన బంగారు వస్తువులను అమ్ముకునేందుకు స్పెండర్ బైక్ పై మహబూబాబాద్ కు వస్తుండగా ఆర్తి గార్డెన్స్ వద్ద పోలీసులు అరెస్టు చేసినట్లు ఎస్పీ వెల్లడించారు. ఈ సందర్భంగా రూ.14.63 లక్షల విలువైన 22 తులాల బంగారం తో పాటు హీరో స్పెండర్ ప్లస్ బైక్, మొబైల్ ఫోన్ నిందితునివద్ద స్వాదీనం చేసుకున్నట్లు విలువ రూ.14,63 లక్షలు ఉంటుందని తెలిపారు. మణప్పురం గోల్డ్ లోన్ తాకట్టు లో ఉన్న బంగారం 33 గ్రాములు, రూ.52.31లక్షలు కలిపి రూ.16,94, లక్షలు ఉంటుందని ఎస్పీ తెలిపారు. నిందితునిపై సస్పెక్ట్ షీట్, పీడీ యాక్ట్ పెట్టి నిఘా పెంచడం జరుగుతుందన్నారు. మీ ప్రాంతంలో ఎవరైనా గుర్తు తెలియని వ్యక్తులు అనుమానాస్పదంగా తిరిగినట్లయితే వెంటనే డయల్100 కాల్ చేయాలని సూచించారు, ఈ కేసులో విశ్వసనీయ సమాచారం సేకరించి నేరస్తులను పట్టుకున్న మహబూబాబాద్ టౌన్ ఇన్స్పెక్టర్ పీ,దేవేందర్, సెంట్రల్ క్రైమ్ ఇన్స్పెక్టర్ హతిరామ్ నాయక్, సీసీఎస్ ఎస్ఐ ఎస్ కె తహర్ బాబా, ఎస్ఐ బి విజయ్ కుమార్, కానిస్టేబుళ్లు ఎస్ నరేష్, కే బాలు హెూంగార్డు సిహెచ్ మధుసూధన్ రెడ్డి లను ఎస్పీ అభినందించారు.

# ప్రజల కోసం కష్టపడిన వారికే పదవులు: వజ్జ సారయ్య

## కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు

కొత్తగూడ, అక్టోబర్ 18 (డైలీ రిపోర్ట్): తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ, గ్రామీణ అభివృద్ధి శాఖ స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు డాక్టర్ దనసరి అనసూయ సీతక్క వారి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘం ఐఎన్టియుసీ కొత్తగూడ మండల అధ్యక్షులుగా నామోజు కృష్ణ, కొత్తగూడ మండల ప్రధాన కార్యదర్శిగా పాకాల స్వామి ని అధికారికంగా నియమించినట్లు ఇండియన్ నేషనల్ ట్రెడ్ యూనియన్ మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘం జిల్లా అధ్యక్షులు ఆర్ వీరేందర్ తెలిపారు. అట్టి నియామక పత్రాన్ని మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వారికి అందజేసిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వజ్జ సారయ్య, మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల పార్టీ కోసం కష్టపడిన వారిని అధిష్టానం తప్పక గుర్తు పెట్టుకుంటుంది వారు ఎక్కడ ఉన్నా పదవులు వాటి అంతట అవే వస్తాయి. పేద ప్రజల బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మన ప్రియతమ నాయకురాలు డాక్టర్ మంత్ర సీతక్క ప్రతి కాంగ్రెస్ పార్టీ కార్యకర్త కష్టపడిన తీరును ఎప్పటికప్పుడు గమనిస్తూనే ఉంటుందని, మునుముందు కాంగ్రెస్ పార్టీ కోసం ప్రజలలో ఎప్పటికప్పుడు మమేకమై వారి కష్టాలను పలు సమస్యలను పట్టించుకున్న నాయకునికి రాబోయే రోజుల్లో ఉన్నతమైన పదవులు వస్తాయని కష్టపడిన వారికి తగు గుర్తింపు ఉంటుందని ప్రతి కార్యకర్త నిస్వార్థంగా ప్రజల కోసం పనిచేయాలని వజ్జ సారన్న తెలిపారు. నామోజు కృష్ణ , పాకాల స్వామి లు మాట్లాడుతూ మాపై నమ్మకంతో మాకు



మండల అధ్యక్షులుగా... ప్రధాన కార్యదర్శిగా... నియమించినందుకు తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వజ్జ సారయ్య, యూనియన్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు ఆర్ వీరేందర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా మండల నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చల్లా నారాయణరెడ్డి సీనియర్ జిల్లా నాయకులు కందిమల్ల మధుసూదన్ రెడ్డి మాజీ జెడ్పిటిసి, బ్లాక్ అద్యక్షులు సుంకరబోయిన మొగిలి, బొల్లు రమేష్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ నర్సంపేట, వెలుదండి వేణు టౌన్ ఉపాధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేషనల్ హైవేస్ కు సంబంధిత సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టండి..

**నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా (NHAI) చైర్మన్ సంతోష్ కుమార్ యాదవ్ కు విజ్ఞప్తి చేసిన ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్..**

దిల్లీ /ఏలూరు, అక్టోబరు18: ఏలూరు పార్లమెంటు పరిధిలో నేషనల్ హైవేస్ కు సంబంధించిన సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా చైర్మన్ సంతోష్ కుమార్ యాదవ్ కు ఏలూరు ఎంపీ పొట్ట మహేష్ కుమార్ విజ్ఞప్తి చేశారు.. ఈ మేరకు దిల్లీ కార్యాలయంలో నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా చైర్మన్ సంతోష్ కుమార్ యాదవ్ కలిసి నాలుగు సమస్యలతో కూడిన వినతి పత్రాలను ఎంపీ పుట్టా మహేష్ కుమార్ అందజేశారు. 216ఎ, 365బీజీ, ఎన్ హెచ్ 16 పై అభివృద్ధి పనులు, సరైన రక్షణ చర్యలు కల్పించాలని కోరారు.



- లింగగూడెం, కమలాపురం, రాఘవాపురంలో పామాయిల్ రైతులు పండించిన పంట ఉత్పత్తులు తరలించడానికి వీలుగా కనెక్టివిటీ రోడ్డు నిర్మించాలని విన్నవించారు.
- చింతలపూడి మండలం లింగగూడెం, కమలాపురం, రాఘవాపురం గ్రామాల రైతులు సరైన అప్రోచ్ రోడ్డు లేకపోవడంతో పామాయిల్ తోటలకు వెళ్లేందుకు ఇబ్బందులు పడుతున్నారని ఛైర్మన్ దృష్టికి ఎంపీ తీసుకెళ్లారు..
- ఖమ్మం నుండి దేవరాపల్లి NH 365 BG% గ్రీన్ఫీల్డ్ హైవే అభివృద్ధి నేపథ్యంలో CH 92o150 నుంచి 93o450 మధ్య ఉన్న పామాయిల్, ఇతర వ్యవసాయ ఉత్పత్తుల తరలించడానికి వీలుగా కనెక్టివిటీ రహదారిని నిర్మించాలని రైతుల తరపున ఎంపీ అభ్యర్థించారు..
- ఏలూరు జిల్లా పరిధిలోని ఖమ్మం-దేవరపల్లి 365 బిజి నేషనల్ హైవే గ్రీన్ఫీల్డ్ ప్రాజెక్ట్ వెంబడి సర్వీస్ రోడ్లు మంజూరు చేయాలని, ప్రతిపాదిత సర్వీస్ రోడ్లు నిర్మించాలని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ఛైర్మన్ కు వివరించారు.
- ఖమ్మం-దేవరపల్లి ఎక్స్ప్రెస్వే, నిర్మాణంలో ఉన్న 4-లేన్ యాక్సెస్-నియంత్రిత హైవే మరియు చింతలపూడి మండలం గురుబట్లగూడెం నుంచి రేచర్ల-గురవాయిగూడెం వరకు సర్వీస్ రోడ్లు మంజూరు చేయాలని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కోరారు.
- ఏలూరు జిల్లా కొత్తగూడెం, దెందులూరు మండలం సీతంపేట లో 2020-2023 మధ్యకాలంలో రోడ్డు పనులు చేపట్టినా, సరైన రక్షణ ఏర్పాట్లు లేకపోవడంతో, విద్యార్థులు, కూలీలు, 200 గ్రామాల ప్రజలు రహదారి దాటే క్రమంలో ప్రమాదాల బారిన పడుతున్నారని, గత రెండేళ్లలో 10 మంది మృత్యువాత పడగా 40 మంది గాయపడ్డరని సమస్య తీవ్రతను ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ఛైర్మన్ కు వివరించారు
- గుండుగొలను నుండి కొవ్వూరు రోడ్డు వరకు %చీఎ%-16లో అత్యంత ప్రాధాన్యతగా పరిగణిస్తూ చర్యలు తీసుకోవాలని విన్నవించారు..
- సీతంపేట జంక్షన్ వద్ద 4 మీటర్ల ఎత్తు బాక్స్ కల్వర్ట్ లేదా %ూబజూ, జఖూ% నిర్మాణం, గుండుగొలను దేవరపల్లి-కొవ్వూరు సెక్షన్లో విద్యార్థులు రాకపోకలు సాగించేందుకు ఓవర్బ్రిడ్జి మధ్య సర్వీస్ రోడ్డు, హెచ్చరిక బోర్డులు, స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ఛైర్మన్ కు విన్నవించారు..
- రైల్వే ఓవర్ బ్రిడ్జి నుండి గుండుగొలను వరకు నిర్మించిన సర్వీస్ రోడ్ల వెంబడి లైటింగ్ను మెరుగుపరచాలని, ప్రమాదాలను నివారించడానికి పోలీసు పెట్రోలింగ్, ఎన్ఫోర్స్మెంట్ను పెంచాలని ఎంపీ విజ్ఞప్తి చేశారు..
- ఉంగుటూరు నియోజకవర్గంలోని గుండుగొలను, భీమడోలు, కూరెళ్లగూడెం, పూళ్ల, కైకరం, చేబ్రోలు, నారాయణపురం, ఉంగుటూరు రెండు కిలోమీటర్ల మేర ఫ్లైఓవర్, సబ్ వేలను నిర్మించాలి ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కోరారు..
- బ్లైండ్ స్పాట్ బాధిత గ్రామాల ప్రజలు సర్వీసు రోడ్డుతో కలిగిన ఫ్లై ఓవర్లు నిర్మించాలని, భీమడోలు రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జిని అయ్యప్ప స్వామి గుడి వద్ద ఉన్న పుంతకు మార్చాలని, సాధ్యమైనంత వరకు ప్రత్యామ్నాయ మార్గాలు చూపించాలని ప్రజలు తనకు చేసిన విజ్ఞప్తులను ఎంపీ పుట్టా మహేష్ కుమార్ చైర్మన్ కు వివరించారు..
- ఏడు బ్లైండ్ స్పాట్ వద్ద ఫ్లై ఓవర్లు లేదా సబ్వేల నిర్మాణం కోసం అంచనాలను సిద్ధం చేయడానికి సంబంధిత అధికారులను ఆదేశించాలని ఎంపీ కోరారు..
- నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా చైర్మన్ సంతోష్ కుమార్ యాదవ్ సానుకూలంగా స్పందించి అభివృద్ధి పనులు, సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తెలిపారు.






# నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ నేరుగా రైతు ఐరిస్ ద్వారా కొనుగోలుకు ఏర్పాట్లు

**మహబూబాబాద్ అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్**

మహబూబాబాద్/కొత్తగూడ (డైలీ రిపోర్ట్): మహబూబాబాద్ జిల్లా కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్, వానాకాలం 24-25, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణపై సంబంధిత సిబ్బందికి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వానాకాలం 2024 -25, వరి ధాన్యం మద్ధతు ధర క్వింటాలుకి ఏ గ్రేడ్ రకం- రూ.2320/- సాధారణ రకం రూ,2300/- అదనంగా రూపాయలు 500/- ప్రతి క్వింటా సన్న ధాన్యానికి చెల్లించబడుతుందని, సన్నరకం రూ కి. 2820/ - ఇస్తారన్నారు. ఈ సంవత్సరం జిల్లాలో ఐకెపి 64, పిఏసిఎస్ 153, జీసీసీ 11, మెప్మా 2, డి ఎఫ్ పి సి ఎల్ 3, ఏఎంసి 1, కలిపి మొత్తం (234) ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేశామన్నారు, ప్రభుత్వ సూచనలకు మేరకు నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ నేరుగా రైతు ఐరిస్ ద్వారా కొనుగోలు చేయుటకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు, ప్రభుత్వ సూచించిన సూచనల ప్రకారం సంబంధిత ఏజెన్సీలు సిబ్బంది రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు చేపట్టాలని అందుకు ఈరోజు మూడు దఫాలుగా శిక్షణ తరగతులు నిర్వహించడం జరిగిందన్నారు,ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని విజయనిర్మల, డి ఆర్ డి ఓ మధుసూదన్ రాజు, డి సి ఓ వెంకటేశ్వర్లు, డీఎస్ఓ ప్రేమ్ కుమార్, డిఎం సివిల్ సప్లై కృష్ణవేణి, డిహెచ్ఓ మరియన్న, తదితరులు పాల్గొన్నారు.

# మా ఇంటికి దారి ఇవ్వండి

**న్యాయవాది కుటుంబానికి అన్యాయం**

**న్యాయదేవత కళ్ళు తెరిచిన రోజునే న్యాయవాది కుటుంబానికి అన్యాయం**

**కుటుంబాన్ని గ్రామం నుంచి వెలి వేసందుకు కుట్ర**

**మంద వినయ్ కుమార్,నక్క యాదమ్మ, న్యాయ వాది మంద శ్రీనివాస్**






**మహేశ్వరం, అక్టోబర్ 18 (డైలీ రిపోర్ట్) :** మా ఇంటికి నడవడానికి దారి ఇవ్వాలని గొల్లూరు గ్రామానికి చెందిన మంద వినయ్ కుమార్,నక్క యాదమ్మ, న్యాయవాది మంద శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం గొల్లూరు గ్రామంలో మంద వినయ్ కుమార్ కొత్తగా ఇల్లు నిర్మించుకున్నారు. ఈనెల 24న గృహప్రవేశం చేయాలని నిర్ణయించుకున్నారు. కానీ అంతలోనే ఇంటిముందు ఖాళీ స్థలం ఉండేది ఆ స్థలంలో మాకు చెప్పకుండా కొందరు గ్రామానికి చెందిన మా కులస్తులు భజన మండలి స్థలమని చెప్పి బెదిరించి ఫ్రీ కాస్ట్ వేశారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. మా గ్రామంలో మమ్మల్ని అవమానించి నువ్వుల పాలు చేయాలని చూస్తున్నారని మా కుటుంబాన్ని మానసిక వేదన కి గురిచేస్తున్నారని ఆరోపించారు ఈన్ని రోజులు లేని ఓపెన్ ప్లేస్ లో ఫ్రీ కాస్ట్ ఎలా వచ్చిందని ఆయన ప్రశ్నించారు. మాకు వెంటనే నడవడానికి దారి ఇవ్వాలని అధికారులను గ్రామస్తులను కోరారు. దీనిపై అధికారులకు ఫిర్యాదు చేస్తానని అవసరం అయితే కోర్టు లో పిటిషన్ సైతం వేస్తానని తెలిపారు విజయ కుమార్ శ్రీనివాస్ తెలిపారు. అధికారులు జోక్యం చేసుకొని నాకు న్యాయం చేయాలని మీడియా ముఖం గా తెలిపారు

# జెఎన్టియుకెలో ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాం ప్రారంభం






**కాకినాడ, అక్టోబర్ 18 ( డైలీ రిపోర్ట్) :** జెఎన్టియుకె ప్రాంగణంలో సెనేట్ హాలు నందు యూనివర్శిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కాకినాడ (యుసిఇకె)లోని కంప్యూటర్ సైన్స్ %ం% ఇంజనీరింగ్ (సిఎస్ఈ) విభాగంలోని సెంటర్ ఆఫ్ ఎక్సెన్స్ ఇన్ ఏఐ%ం%ఎంఎల్ ఆధ్వర్యంలో "ఇండస్ట్రీ 4.0" అను అంశంపై రెండు రోజుల పాటు నిర్వహిస్తున్న ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాం (ఎఫ్‌డిపీ) శుక్రవారం ఉదయం ప్రారంభమైంది. ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఇన్చార్జి ఉపకులపతి ప్రొ. కెవిఎస్జి జి. మురళీకృష్ణ, ముఖ్యఅతిథిగా విచ్చేయగా గౌరవ అతిథులుగా రెక్టార్ ప్రొ. కెవి. రమణ, ఇన్చార్జి రిజిస్ట్రార్ ప్రొ.వి. రవీంద్రనాథ్, ఓఎస్డి ప్రొ.డి. కోటేశ్వరరావు, రీసోర్స్ పర్సన్స్ గా విశాఖపట్నం ఎంఎస్ఎంఈ టెక్నాలజీ సెంటర్లోని మెకట్రానిక్స్ విభాగాధిపతి డా.కె. మురళీకృష్ణ, ఫైటెక్ ఎంబెడెడ్ ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్ డా.బి. వల్లభరావు, అతిథులుగా యుసిఇకె ఇన్చార్జి ప్రిన్సిపాల్ ప్రొ. ఎన్.మోహన్రావు, సిఎస్ ఇన్చార్జి విభాగాధిపతి డా. పి. కరుణలు వేదికనలంకరించారు. ఎఫ్‌డిపి ప్రోగ్రాము ఐటి ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఇన్చార్జి డైరెక్టర్ ప్రొ.ఎ.ఎస్.ఎన్.చక్రవర్తి, సిఎస్ఈ విభాగం ప్రొఫెసర్ డా.ఎల్. సుమలతలు కో-ఆర్డినేటర్లుగా వ్యవహరిస్తుండగా డా.టి. శివరామకృష్ణ, డా.ఇ. సునీతలు కో-కోఆర్డినేటర్లుగా వ్యవహరిస్తున్నారు. ఈ సందర్భంగా ఇన్చార్జి ఉపకులపతి ప్రొ. కెవిఎస్జీ. మురళీకృష్ణ మాట్లాడుతూ ప్రపంచంలో ప్రస్తుతం ఆదరణలో ఉన్న ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషిన్ లెర్నింగ్, ఐఓటి, డేటా సైన్స్, రోబోటిక్స్, త్రీడీ ప్రింటింగ్, డ్రోన్ టెక్నాలజీ, అగ్యుమెంటెడ్ రియాల్టీ (ఏఆర్), వర్చువల్ రియాల్టీ (విఆర్) తదితర కోర్సులు పరిశ్రమలకు అనుగుణంగా అధ్యాపకులు ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ల ద్వారా ఆధునిక సాంకేతిక అంశాలపై వృత్తిపరమైన అవగాహన పొందాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఇటీవల ప్రస్తావించిన ఇండస్ట్రీ రెడీ కోర్సులకు సంబంధించిన ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాము నిర్వహిస్తున్నందుకు ఎఫ్‌డిపి కో- ఆర్డినేటర్లను అభినందించడం జరిగిందన్నారు. ఇంజనీరింగ్ కళాశాలల్లో అనేక మంది విద్యార్థులు సాంకేతికపరంగా ఆదరణలో ఉన్న కోర్సులలో చేరుతున్నారని, వారిని పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా తీర్చిదిద్దడం ద్వారా పరిశ్రమలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించవచ్చునన్నారు. అభివృద్ధి చెందుతున్న ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ఆధారిత సాంకేతికతలపై ప్రత్యేక దృష్టి సారించడంతో పాటు విద్యావ్యవస్థ మరియు పరిశ్రమల మధ్య అనుసంధానాన్ని మరింత బలోపేతం చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. రెక్టార్ ప్రొ. కెవి. రమణ మాట్లాడుతూ ఎఫ్‌డిపి ద్వారా పరిశ్రమలకు అవసరమైన ఆధునిక సాంకేతికతలు, ఐఓటి సెన్సార్లు, పరికరాలు, క్లౌడ్ ప్లాట్ఫారమ్ల గురించి అవగాహన పెంపొందించుకోవడంతో పాటు ప్రయోగాత్మక అనుభవంతో పాటు విభిన్న కేస్ స్టడీలపై చర్చించేందుకు అధ్యాపకులకు, పరిశోధక విద్యార్థులకు అవకాశం లభిస్తుందన్నారు. ఇన్చార్జి రిజిస్ట్రార్ ప్రొ.వి.రవీంద్రనాథ్ మాట్లాడుతూ విద్యాసంస్థ మరియు పరిశ్రమల అనుసంధానం ద్వారా విద్యార్థులకు బోధన, అభ్యాసన పద్ధతులను ప్రయోగాత్మకంగా వివరించేందుకు వీలు కలుగుతుందన్నారు. రీసోర్స్ పర్సన్స్ గా పాల్గొన్న డా.కె. మురళీకృష్ణ, డా. బి.వల్లభవులు పరిశ్రమలలో అనుసరించే పలు సాంకేతికత పద్ధతులను, డ్రోన్ టెక్నాలజీ, పరిశ్రమల సుస్థిరాభివృద్ధి కోసం విద్యాసంస్థ మరియు పరిశ్రమల అనుసంధానంపై అధ్యాపకులకు, పరిశోధక విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు, విభాగాధిపతులు, యుసిఇకె అధ్యాపకులు, అనుబంధ కళాశాలల అధ్యాపకులు. పరిశోధక విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ యూనివర్శిటీ టోర్నమెంట్లలో పాల్గొనే క్రీడాకారులకు మెరుగైన సదుపాయాలు కల్పించాలి

**జెఎన్టియుకె ఇన్చార్జి ఉపకులపతి ప్రొ.కెవిఎస్. మురళీకృష్ణ**



కాకినాడ, అక్టోబర్ 18 (డైలీ రిపోర్ట్) : జెఎన్టియుకె ప్రాంగణంలో శుక్రవారం ఉదయం విసి కాన్ఫరెన్స్ హాలు నందు జెఎన్టియుకె యూనివర్శిటీ 10వ స్పోర్ట్స్ కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. సమావేశానికి స్పోర్ట్స్ కౌన్సిల్ ఛైర్మన్ మరియు ఇన్చార్జి ఉపకులపతి ప్రొ.కెవిఎస్. మురళీకృష్ణ ముఖ్యఅతిథిగా విచ్చేయగా అతిథులుగా వైస్ ఛైర్మన్ %ం% రెక్టార్ ప్రొ. కెవి. రమణ, ట్రెజరర్ %ం% ఇన్చార్జి రిజిస్ట్రార్ ప్రొ.వి. రవీంద్రనాథ్, స్పోర్ట్స్ కౌన్సిల్ సభ్యులు పాల్గొన్నారు. సమావేశానికి యూనివర్శిటీ స్పోర్ట్స్ కౌన్సిల్ సెక్రటరీ డా.జి.శ్యామ్కుమార్ అధ్యక్షత వహించి 2023-2024 విద్యా సంవత్సరానికి సంబంధించిన నివేదికను, చేపట్టిన కార్యక్రమాలను వివరించారు. ఈ సందర్భంగా ఇన్చార్జి ఉపకులపతి ప్రొ. కెవిఎస్. మురళీకృష్ణ మాట్లాడుతూ జెఎన్టియుకె యూనివర్శిటీ తరపున 2024 2025 విద్యాసంవత్సరంలో ఇంటర్ యూనివర్శిటీ టోర్నమెంట్లలో పాల్గొనే క్రీడాకారులకు మెరుగైన సదుపాయాలు కల్పించాలి ఉత్తమ ప్రతిభ కనబర్చేలా తీర్చిదిద్దాలన్నారు. అనంతరం స్పోర్ట్స్ కౌన్సిల్ సమావేశంలోని ప్రతిపాదిత అజెండాలోని అంశాలపై 2024 2025 విద్యా సంవత్సరానికి సమర్పించిన బడ్జెట్ ప్రతిపాదనలపై చర్చించి తగు చర్యలు చేపట్టేలా అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో యూనివర్శిటీ స్పోర్ట్స్ కౌన్సిల్ సభ్యులు డిఏఏ ప్రొ. జి. యేసురత్నం, డిఏపి ప్రొ.బి.బాలకృష్ణ, డిఇ ప్రొ.జి. పద్మజారాణి, ఇఓడబ్ల్యు %ం%జి డైరెక్టర్ ప్రొ. యువి. రత్నకుమారి, సిఇ (పిజి) ప్రొ.డి. హరిత, ఆంధ్రా యూనివర్శిటీ ఫిజికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ ప్రొ. ఎన్. విజయ్ మోహన్, ఆదిత్య ఇంజనీరింగ్ కాలేజీ (సూరంపాలెం) ప్రిన్సిపాల్ డా. శ్రీనివాసరెడ్డి, విజయ కాలేజ్ ఆఫ్ ఫార్మశీ (విజయవాడ) ప్రిన్సిపాల్ డా. కె. పద్మలత, యుసిఇఎన్ ఇంటర్ కాలేజియేట్ టోర్నమెంట్స్ సెక్రటరీ డా.జి.పి.రాజు, ఎస్ఆర్‌కెఆర్ ఇంజనీరింగ్ కాలేజీ (భీమవరం) ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డా.పి.సత్యనారాయణ రాజు, లకిరెడ్డి బాలిరెడ్డి కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ (మైలవరం) ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. ఎన్వి. రాజ్కుమార్, సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ %ం% టెక్నాలజీ (చీరాల) ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ ఏ. శ్రీనివాసరావు, శ్రీ వాసవి ఇంజనీరింగ్ కాలేజీ (తాడేపల్లిగూడెం) ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ కె.లావణ్య, ఫిజికల్ డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో ఎటువంటి అభివృద్ధి జరగలేదు

**జనసేన పార్టీ ఇంచార్జ్ మర్రెడ్డి శ్రీనివాస్**



**పిఠాపురం, అక్టోబర్ 18 (డైలీ రిపోర్ట్) :** గత వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో గ్రామాలల్లో ఎటువంటి అభివృద్ధి జరగలేదని, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, పిఠాపురం ఎమ్మెల్యే, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ సారధ్యంలోని ఎన్డీఏ ప్రభుత్వంలో రాష్ట్రంలో అన్ని గ్రామాల అభివృద్ధికి వేలాది కోట్ల రూపాయల నిధులు కేటాయించినట్లు పిఠాపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జి మర్రెడ్డి శ్రీనివాస్ పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న పల్లె పండుగ వారోత్సవాల్లో భాగంగా పిఠాపురం మండలంలోని పలు గ్రామాల్లో రోడ్లు నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేశారు. దీనిలో భాగంగా పిఠాపురం మండలం పాత కందరాడ, కొత్త కందరాడ గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణ పనులకు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంఛార్జి మర్రెడ్డి శ్రీనివాస్, ఎన్డీఏ కూటమి పార్టీల నాయకులు కొబ్బరికాయలు కొట్టి, శంకుస్థాపనలు చేశారు. కాగా జనసేన పార్టీ ఇంఛార్జి మర్రెడ్డి శ్రీనివాసును జనసేన పార్టీ పిఠాపురం నియోజకవర్గ నేత డాక్టర్ పిల్లా శ్రీధర్ ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మర్రెడ్డి శ్రీనివాస్ మీడియాతో మాట్లాడారు. కార్యక్రమంలో పిఠాపురం పంచాయతీ రాజ్ శాఖ ఏఈ నూకరాజు, సర్పంచ్ సైతన నాగభారతి, ఎంపీటీసీ పిల్లా సునీత, పిఠాపురం నియోజకవర్గ బిజెపి ఇన్చార్జి డాక్టర్ బుర్రా వెంకట కృష్ణంరాజు, జనసేన నాయకులు పిల్లా శివశంకర్, గండి కొండలరావు, దాట్ల సూర్యనారాయణ రాజు, సకుమళ్ళ గంగాధర్, ఊటా నానిబాబు, తెలగంశెట్టి వేంకటేశ్వరరావు, తోట ఏడుకొండలు, బొజ్జా లోవరాజు, పిల్లా ముత్యాలరావు, బండి సాయి, పిల్లా రమ్య జ్యోతి, సూర్యప్రకాశరావు, తుమ్మలపల్లి చందు, లక్ష్మీనారాయణ, బుజ్జి, ముప్పిడి నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ మరియు స్కాలర్షిప్ వెంటనే విడుదల చేయాలి

**ఏబీవీపీ శంషాబాద్ జిల్లా శంకర్ పల్లి శాఖ కన్వీనర్ చెవ్వ నితిన్**




శంకర్ పల్లి అక్టోబర్ 18:(డైలీ రిపోర్ట్): రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ మరియు స్కాలర్షిప్ వెంటనే విడుదల చేయాలని ఈ సందర్భంగా ఏబీవీపీ శంకర్ పల్లి శాఖ కన్వీనర్ చెవ్వ నితిన్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ విడుదల చేయకపోవడంతో విద్యార్థులు చాలా ఇబ్బందులపాలవుతున్నారు దాదాపు 7,500 కోట్లకు పైగా బకాయిలు ఉన్నాయని అన్నారు. నూతనంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం కావస్తున్నా పెండింగ్ లో ఉన్నటువంటి బకాయిలను విడుదల చేయకుండా నిర్లక్ష్యం చేస్తూ పేద విద్యార్థుల పట్ల శాపంగా మారారని మండిపడ్డారు. డిగ్రీ మరియు పీజీ పూర్తయినటువంటి విద్యార్థుల సర్టిఫికెట్లు ఇవ్వకుండా యాజమాన్యాలు ఒత్తిడికి గురి చేస్తున్న పట్టించుకోని ఈ కాంగ్రెస్ ప్రభుత్వం. ప్రభుత్వానికి విద్యారంగం పైన ఎంత చిత్తశుద్ధి ఉందో విద్యారంగానికి కేటాయించిన బడ్జెట్ లోనే అవగతం అవుతుంది. ఇప్పటికైనా పెండింగ్ లో ఉన్నటువంటి ఫీజు రీయింబర్స్మెంట్ మరియు స్కాలర్షిప్ వెంటనే విడుదల చేయాలని చెప్పి ఏబీవీపీ డిమాండ్ చేస్తోంది .లేనియెడల రాష్ట్రమంతా విద్యార్థులు అందరినీ కలుపుకొని పెద్ద ఎత్తున ఉద్యమాన్ని చేపడతామని ఏబీవీపీ రాష్ట్ర ప్రభుత్వానికి హెచ్చరిస్తోంది అన్నారు. ఈ సమావేశంలో నగర ఉపాధ్యక్షులు వడ్ల శివ చారి,హరీశ్వర్,వంశీ,కార్తీక్ శ్రీధర్ తదితర విద్యార్థులు పాల్గొన్నారు



## మెట్ట ప్రాంతాన్ని అభివృద్ధి చేసిన ఘనత జ్యోతుల నెహ్రూకే దక్కుతుంది

**జనసేన జిల్లా కార్యదర్శి జ్యోతుల శ్రీనివాసు**

**పిఠాపురం, అక్టోబర్ 18 (డైలీ రిపోర్ట్) :** కాకినాడ జిల్లా జగ్గంపేట శాసనసభ్యుడు, సీనియర్ రాజకీయ నాయకుడు జ్యోతుల నెహ్రూ జన్మదినోత్సవం పురస్కరించుకొని శుక్రవారం ఉదయం జగ్గంపేటలో ఏర్పాటు చేసిన జ్యోతుల నెహ్రూ జన్మదినోత్సవ వేడుకల కార్యక్రమానికి పిఠాపురం నియోజవర్గం జనసేననాయకుడు, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కార్యదర్శి జ్యోతుల శ్రీనివాసు హాజరైయ్యారు. ముందుగా జ్యోతుల నెహ్రూకి జన్మదినోత్సవం శుభాకాంక్షలు జ్యోతుల శ్రీనివాసు తెలియజేస్తూ ఆయనకు డైరీ పెన్నుతో పాటు 200 నోట్ పుస్తకములు జ్యోతుల నెహ్రూకు అందజేశారు. అనంతరం జ్యోతుల శ్రీనివాసు మాట్లాడుతూ మెట్ట ప్రాంతాన్ని అభివృద్ధి చేసిన ఘనత సీనియర్ రాజకీయ నాయకుడు, జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూకే దక్కుతుందన్నారు. జ్యోతుల నెహ్రూ మెట్ట ప్రాంతలో గత 40 సంవత్సరాలుగా రాజకీయ రంగంలో ఉన్న సీనియర్ నాయకుడని, ప్రాంత అభివృద్ధి ప్రధాతని, ఆయన చాగల్ నాడు ఎత్తిపోతలు, పురుషోత్తపట్నం ఎత్తిపోతలు వంటి సాగునీరు ప్రాజెక్టులు రూపశిల్పి జ్యోతుల నెహ్రూ అని అన్నారు. జ్యోతుల నెహ్రూ సహజమైన స్వరతత్వం గల నాయకులని జన్మ దినోత్సవనికి వచ్చేవారు ఆయనకు బొకేలు గానీ, దండలు గానీ తేవద్దని వాటికి బదులుగా పూల మొక్కలు, పుస్తకాలు తెస్తే పేద విద్యార్దులకు ఇవ్వవచ్చునని, తద్వారా వారికి వినియోగించుకోవడానికి అవకాశం ఉంటుందని చెప్పిన నాయకులు జ్యోతుల నెహ్రూ అని జ్యోతుల శ్రీనివాసు తెలియజేశారు. జ్యోతుల శ్రీనివాస్ వెంట దుర్గాడ మాజీ ఎంపీటీసీ సభ్యులు కొమ్మూరి కృష్ణ, దుర్గాడ గ్రామ జిల్లా పరిషత్ హైస్కూల్ మాజీ చైర్మన్ కందా శ్రీనివాస్, జ్యోతుల సీతారాంబాబు, కోలా నాని, జ్యోతుల పెద్దశివ సఖినాల శివ, జ్యోతుల చిన్నశివ, ప్రత్తిపాడు జనసేన నాయకుడు మేకల కృష్ణ, కత్తిపూడి జ్యోతుల వీరబాబు తదితరులు ఉన్నారు.

## అంతరాష్ట్ర గంజాయి ముఠా సభ్యుల అరెస్ట్...

**1.5 కేజీ ల గంజాయి, ఒక వ్యాన్, మూడు సెల్ ఫోన్లు స్వాధీనం....**

**వివరాలను వెల్లడించిన డిఎస్పీ జీవన్ రెడ్డి...**




**ఆదిలాబాద్, అక్టోబర్ 18 (డైలీ రిపోర్ట్) :** ఇటీవల ఆదిలాబాద్ జిల్లాలో భారీగా పట్టుబడ్డ గంజాయి కేసులో మరో నలుగురి అంతరాష్ట్ర గంజాయి ముఠాను అరెస్ట్ చేసినట్లు డీఎస్పీ జీవన్ రెడ్డి తెలిపారు. ఆదిలాబాద్ రూరల్ సర్కిల్ పోలీస్ స్టేషన్ లో శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. గత నెల తలమడుగు పోలీస్ స్టేషన్ పరిధిలో తెలంగాణ మహారాష్ట్ర సరిహద్దులోని లక్ష్మీపూర్ చెక్ పోస్ట్ వద్ద 900 కిలోల భారీ ఎత్తున గంజాయి పట్టుబడిన సంగతి తెలిసిందే. ఈ కేసులో అప్పుడు ఇద్దరిని అరెస్ట్ చేసి విచారించగా, ఎస్పీ గౌష్ అలం ఆదేశాల మేరకు ఆ కేసులో మిగిలిన నిందితుల కోసం గాలించగా మహారాష్ట్ర లో గోతిరాం గురుదయాల్ సాబ్లే, శుభం గోతిరాం సబ్లే, అమర్ సింగ్ నారాయణ గోతి, సోమనాథ్ బికా సాబ్లె లను ప్రత్యేకంగా ఒక బృందాన్ని ఏర్పాటు చేసి చాకచక్యంగా అదుపులోకి తీసుకున్నట్టు తెలియజేసారు. వీరి వద్ద ఒకటిన్నర కిలోల గంజాయి, మూడు సెల్ ఫోన్లు, వ్యాన్ ను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఆ కేసు లో ప్రధాన సూతధారిగా ఉన్న మిగిలిన వారిని అరెస్టు చేయడానికి ఈ బృందం కార్యచరణను కొనసాగిస్తుందని తెలిపారు. ఈ కేసులో ముగ్గురు వాహనంలో ఉండగా, ఒకరు గంజాయిని వ్యాపారంగా చేసుకునే వ్యక్తి గా డిఎస్పి తెలిపారు. నిందితులను పెట్టుకోవడంలో కృషి చేసిన జైనథ్ సిఐ సాయినాథ్, రూరల్ సీఐ ఫనిధర్, ఎస్సై ముజాహిద్, సిబ్బంది రుక్మారెడ్డి, గంగాధర్ రెడ్డి, శ్రీనివాస్, సిబ్బంది తదితరులను జిల్లా ఎస్పీ గౌష్ ఆలం ప్రత్యేకంగా అభినందించడం జరిగిందని తెలిపారు.

## అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి: చేవెళ్ల ఎమ్మెల్యే యాదయ్య

శంకర్‌పల్లి: అక్టోబర్ 18: (డైలీ రిపోర్ట్): నియోజకవర్గంలో ఉన్న ఐదు మండలాలలో అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని చేవెళ్ల మ్మెల్యే యాదయ్య అన్నారు. శుక్రవారం ఎంపీడీవో కార్యాలయంలో నియోజకవర్గంలోని ఎంపీడీవోలు, మునిసిపల్ కమిషనర్ లతో ఎమ్మెల్యే సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వర్షాల వల్ల దెబ్బతిన్న రోడ్లను మరమ్మత్తు చేయాలన్నారు. ప్రజా పాలన అప్లికేషన్ లను స్వీకరించాలన్నారు. ఉపాధి హామీ ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. మునిసిపల్ పరిధిలో పలు అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయాలని ఎమ్మెల్యే సూచించారు. కార్యక్రమంలో శంకర్‌పల్లి, చేవెళ్ల, షాబాద్, మొయినాబాద్ ఎంపీడీవో లు వెంకయ్య గౌడ్, హిమబిందు, అపర్ణ, సంధ్య, మునిసిపల్ కమిషనర్ శ్రీనివాస్ పాల్గొన్నారు.







# పేదలకు ఇళ్ల పట్టాలు ఇవ్వరు!?

## రియల్ వ్యాపారులకు అక్రమ లే అవుట్ లకు అనుమతులు !?

## రెవిన్యూ అధికారుల పనితీరు పట్ల అనుమానాలు!!


## జిల్లా లో వందల ఎకరాలు కబ్జా?





ఆదిలాబాద్ జిల్లా డైలీ రిపోర్ట్ బ్యూరో : ప్రభుత్వ భూములు, అసైన్మెంట్ భూములు రియల్ వ్యాపాస్తుల చేతిలోకి మారాయి.తెలంగాణ రాష్ట్ర ఏర్పాడిన అనంతరం భూములకు విపరీతముగా ధరలు పలకడంతో అదిలాబాద్ జిల్లాలో గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం హయాంలో ప్రభుత్వ భూములు, అసైన్ మెంట్ భూములు రియల్ వ్యాపారుల, అప్పటి బి ఆర్ ఎస్ నాయకుల చేతిలోకి వెళ్లాయి.ప్రభుత్వ భూములు కాపడాల్సిన అధికారులు, అధికార పార్టీ నాయకులు రియల్ వ్యాపారులతో చేతులు కలపడం వల్ల వందలాది ఎకరాల ప్రభుత్వం భూములు కబ్జాలకు గురై,విచ్చల విడిగా అక్రమ లే అవుట్ వెలిచాయన్న ఆరోపణలు ఉన్నాయి.కానీ పేద ప్రజలు ఇప్పటికి ఇళ్ల స్థలాలు కోసం అధికారుల చుట్టూ, ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ ప్రతి నిత్యం ప్రదక్షణలు చేస్తూనే ఉన్నారు.. పేద ప్రజలు నివసిస్తున్న వారికీ ప్రభుత్వం నిబంధాలు అడ్డు రాగా, రియల్ వ్యాపారులకు నిబందనాలు ఉండవా? అంటూ నిరుపేదలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆదిలాబాద్ పట్టణ శివారులో గల 72 సర్వే నంబరులో పేదలు వేసుకున్న గుడిసెలకు పట్టాలు ఇవ్వకపోగా,పక్కనగల అసైన్మెంట్ భూముల్లో జోరుగా అక్రమ లే అవుట్ చేసుకుంటూన్న అధికారులు చూసిచచూడన్నట్లు మౌనం వెనుక మతలం ఏమిటని అంటున్నారు. ఇటీవల రాష్ట్రంలో అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమాలకు గురైన అసైన్మెంట్ల, ప్రభుత్వం భూముల గురించి అధికారులకు నివేదిక అడిగిన్నట్లు తెలిసింది. దింతో అయినా కబ్జాకు గురైనవందలాది ఎకరాల భూమలు కొలికి వస్తుందా జిల్లా ప్రజలు ఆశభావం వ్యక్తం చేస్తున్నారు.ప్రభుత్వం భూములపై ప్రభుత్వం నివేదిక కోరడడం తో రియల్ వ్యాపారులు, గత బి ఆర్ ఎస్ నాయకులు తీవ్ర ఆందోళన చెందుతున్నట్లు తెలుస్తుందికాంగ్రెస్ పార్టీ నాయకులతో మచ్చిక చేసుకోవటానికి పైరవీలు సాగిస్తున్నట్లు తెలుస్తుంది. అదిలాబాద్ పట్టణ శివారు ప్రాంతంలో గల 72 సర్వే నంబర్లు సుమారు 400 ఎకరాల భూములలో ప్రభుత్వ భూములు , అసైన్ మెంట్ భూములు ఉన్నాయి. నేడు ఈ భూములకు కోట్ల లలో డిమాండ్ ఉంది.గత ప్రభుత్వం హయాంలో అధికార పార్టీ అండ దండలతో రియల్ వ్యాపారం వ్యాపారం మూడు పువ్వులు -ఆరు కాయలు గా కొనసాగింది ప్రజల నుండి ఆరోపణ వచ్చిన పత్రికలలో కథనాలు వచ్చిన అధికారులు స్పందించకపోవడం పట్ల పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. గతంలో జెడ్పి సమావేశంలో నేరదిగొండ జెడ్పిటిసి సభ్యుడు హోదాలో నేటి ఎమ్మెల్యే అనిల్ జాదవ్, బోథ్ ఎంపీపీ తుల శ్రీనివాస్ అసైన్మెంట్ భూములఅక్రమాలు సమావేశంలో చర్చించడం సంచలనం సృష్టించింది. జడ్పీ సమావేశంలో చర్చ జరిగినా,ఇంతవరకు అధికారులు స్పందించి చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. గతంలో 72 సర్వే నంబర్ లో ఎల్ ఐ సి ఏజెంట్స్ హౌసింగ్ సొసైటీకి ఇచ్చిన భూములలో రియల్ వ్యాపారస్తులు అక్రమ లేఅవుట్లు చేశారని,గతంలో ఆదిలాబాద్ కలెక్టర్ కార్యాలయం ముందు ఆధ్వర్యంలో ఎల్ఐసి ల్ ఏజెంట్లు ధర్నాలు చేసినా అధికారులు స్పందించక పోగా, ఇటీవల రాష్టంలో ప్రభుత్వం మారడడం వల్ల ఎల్ ఐ సి ఏజెంట్లు మళ్లీ ఇటీవల అధికారులకు వినతి పత్రం సమర్పించిన్నట్లు ఆ సంఘము నాయకులు చందర్, కాంతరెడ్డి, మేకల మల్లన్న లు తెలిపారు. అదిలాబాద్ జిల్లా లో అసైన్మెంట్ భూములలో బిచ్చవుడిగా గతంలో లేఅవుట్ వేసినా భూములలో అధికారులు అక్రమ లే అవుట్ అంటూ ప్లెక్సీ లు పెట్టి, గుర్తులను తొలగించినా, కొన్నాళ్ళు తరువాత యధావిధిగా లే అవుట్ పనులు జరుగుచున్న అధికారులు పట్టించుకోకపోవడం పట్ల పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి ఇచ్చోడ మండలంలోని జాతీయ రహదారి ఇస్లాం నగర్ వద్ద అసైన్ మెంట్ భూములలో పక్కన గల అసైన్మెంట్ భూముల్లో లే అవుట్ వేసి చేసిన అధికారం పిఏ చేసిన స్పందన లే లే అవుట్ చేసి, ప్లాట్లను విక్రయించారు.గుబ్బ గ్రామ శివారులో అక్రమ లే అవుట్ లో కొంత భాగం అసైన్ మెంట్ భూమి ఉంది.మండలం లో 118సర్వే లో కొందరు అక్రమ పట్టాలు చేసుకొంగ, మరికొందరు ప్లాట్లు చేసి విక్రస్తున్నారు.అడిగాం కే శివారంలో బి ఆర్ ఎస్ కు చెందిన నాయకుడొక్కరు అసైన్ మెంట్ భూమిని పట్టా మార్పిడి చేసుకున్నారు

నేరదిగొండ మండలంలోని కుంటాల జలపాతం క్రాస్ రోడ్డు వద్ద అసైన్ మెంట్ భూమి ని అక్రమ లే అవుట్ చేశారు. అప్పటి ఎమ్మెల్యే రాథోడ్ బాపూరావు పాత్ర ఉందని, విచారణ జరిపించాలని జడ్పీ సమావేశంలో అధికార పక్ష ప్రజా ప్రతినిధులు ఆరోపించిన సంగతి విధితమే.





### ఇళ్ల స్థలాలు ఇవ్వాలి. తుడుం దెబ్బ డిమాండ్.

ఆదిలాబాద్ పట్టణ పరిచర ప్రాంతాలలో నివాసం ఉంటున్న వారికీ ఇళ్ల పట్టాలు ఇవ్వాలని తుడుం దెబ్బ రాష్ట్ర వర్కింగ్ అధ్యక్షుడు గోడం గణేష్, జిల్లా అధ్యక్షుడు పూర్క బాపూరావు డిమాండ్ చేశారు. దిలాబాద్ పట్టణ శివారులో 72 సర్వే నంబర్లు ప్రభుత్వం చెందిన 22 ఎకరాల భూములలో 2040 మంది పేద ఆదివారం నివాసం ఉంటున్నవారికి జి వొ నంబర్ 58 ప్రకారం ఇళ్ల స్థలాలకు పట్టాలు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు.డిమాండ్ చేశారు. కోట్ల లో ధరలు పలకడం తో అధికారులు, రాజకీయ నాయకులు పేదల భూమి కబ్జా చేయటానికి ప్రయత్నం చేశారాని, రాష్ట్రము లో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినందున ఇళ్ల స్థలాలకు పట్టాలు ఇచ్చి, ఇళ్ళు నిర్మించాలని వారు కోరారు.



### విచారణ చేపట్టాలి :...

అదిలాబాద్ జిల్లాలో ప్రభుత్వ భూములలో,అసైన్మెంట్ భూములలో గత ప్రభుత్వంలో అక్రమ లేఔట్ లపై సమగ్ర న్యాయ విచారణ జరిపించాలని మాజీ జెడ్పిటిసి సభ్యుడు మునేశ్వర్ నారాయణ డిమాండ్ చేశారు ఆయన మాట్లాడుతూ గత బి ఆర్ ఎస్ ప్రభుత్వంహయాంలో అధికార పార్టీ అండ దండలతో విచ్చలవిడిగా అక్రమ లే అవుట్ లు అయన ఆరోపంచారు..



## విద్యా సాధికారత లక్ష్యంతో ముందుకు వెళ్తున్నాం

### బోథ్ నియోజకవర్గం ఇన్చార్జి ఆడే గజేందర్

ఆదిలాబాద్ జిల్లా డైలీ రిపోర్ట్ బ్యూరో : ప్రభుత్వ విద్యాసంస్థల్లో మౌలిక సదుపాయాలు కల్పిస్తూ, ప్రభుత్వ పాఠశాలలను మరింత బలోపేతం చేస్తామని,విద్యార్థి ఉపాధ్యాయులలో విద్యా సాధికారత కోసం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని బోథ్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆడే గజేందర్ అన్నారు కేజీబీవీ పాఠశాలలో ఇన్చార్జి మంత్రివర్యుల స్పెషల్ డెవలప్మెంట్ నిధులతో 5 లక్షల రూపాయలతో ప్రహరీ గోడ నిర్మాణానికి, జెడ్ పి ఎస్ ఎస్ బాలికల పాఠశాలలో 5 లక్షల రూపాయలతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భోడ్డు గంగారెడ్డితో కలిసి బోథ్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆడే గజేందర్ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు అట్లాగే మోడల్ స్కూల్లో చేపట్టబోయే అభివృద్ధి పనులకు సంబంధించి ఏర్పాట్లను చేయాలని కాంట్రాక్టర్ ని ఆదేశించారు ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వ విద్యాసంస్థలు బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు పూర్తిగా నిర్వీర్యమైనయని, ప్రస్తుతం వాటిలో మౌలిక వసతులు కల్పిస్తూ అత్యున్నత ప్రమాణాలు కలిగిన విద్యావ్యవస్థను తెలంగాణ ప్రజలకు అందించేందుకే యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ గురుకుల విద్యాసంస్థల ప్రారంభిస్తున్నారని తెలిపారు త్వరలోనే ముఖ్యమంత్రి కలిసి బోథ్ నియోజకవర్గంలో కూడా ఇంటిగ్రేటెడ్ గురుకుల పాఠశాల ఏర్పాటు చేయాలని కోరనున్నట్టు తెలిపారులిఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు



**అనంతగిరి,అక్టోబర్18,(డైలీ రిపోర్ట్):**రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని అనంతగిరి తహసిల్దార్ హిమబిందు అన్నారు.శుక్రవారం మండల పరిధిలోని త్రిపురవరం గ్రామంలో ఐకెపి సెంటర్ ను వారు ప్రారంభించి మాట్లాడారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం నిబంధనల మేరకు రైతులు తేమ లేకుండా ఐకెపి సెంటర్ కు ధాన్యాన్ని తీసుకువచ్చి ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర పొందాలని ఈ సందర్భంగా వారు రైతులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఏపీఎం లక్ష్మి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముస్కు శ్రీనివాస్ రెడ్డి,ఏఈఓ అన్వేష్,బుర్ర పుల్లారెడ్డి,కొత్తా నారాయణరెడ్డి,మందడి రంగారెడ్డి,గుర్రం వెంకటరెడ్డి,అనంతరెడ్డి,యేసు ,జలీల,శ్రీదేవి,ఐకెపి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఏజెన్సీ పాఠశాలల్లో విద్యను బలోపేతం చేయాలి

### ఆదివాసి టీచర్స్ అసోసియేషన్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు పెనుక ప్రభాకర్



**కొత్తగూడ, అక్టోబర్ 18 కొత్తగూడ (డైలీ రిపోర్ట్):** ఏజెన్సీ ప్రాంతాల్లో ఉన్న గిరిజన పాఠశాలల్లో విద్యను బలోపేతం చేయాలి అని ఆదివాసి టీచర్స్ అసోసియేషన్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు పెనుక ప్రభాకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శుక్రవారం నాడు మండల కేంద్రంలో నీ స్పోర్ట్స్ పాఠశాలలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఐటీడీఏ ఏటూర్ నాగారం ఆధ్వర్యంలో మహబూబాబాద్ జిల్లాలో కొనసాగుతున్న 19 గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాలలు, 104 గిరిజన ప్రాథమిక పాఠశాలలు,ఆరు ఎస్టి బాలుర హాస్టళ్లు, 9 పోస్టు మెట్రిక్ హాస్టల్లో విద్య విధానం కుంటుపడుతుందని , ఉపాధ్యాయుల బదిలీలు జరిగి రెండు నెలలు కావస్తున్నప్పటికీ ఇంకా ఏకోపాధ్యాయ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులను రిలీవ్ చేసినప్పటికీ వారి స్థానంలో ఇంకా సర్దుబాటు జరగకపోవడం బాధాకరమని, కొత్తగా బదిలీలు జరిగిన సందర్భంలో కాళీ అయిన ఎస్ సి ఆర్ పి ల స్థానంలో ఇంతవరకు నియమించకపోవడం శోచనీయం అని,జిల్లా మానిటరింగ్ అధికారి ఏసీఎంలో బదిలీ స్థానంలో ఇంతవరకు దిక్కులేని పరిస్థితి ఏర్పడింది, విద్యార్థులు అధికంగా ఉన్న పాఠశాలలకు ఇంతవరకు సర్దుబాటు చేయకపోవటం మూలంగా విద్యార్థుల సిలబస్ అయ్యే పరిస్థితి కనబడుటలేదని, ఉపాధ్యాయులకు సంబంధించి సర్వీస్ అంశాలను పరిష్కరించడంలో అధికారులు విఫలమవుతున్నారని, ఉపాధ్యాయుల సర్వీసు పుస్తకాలను నెలల తరబడి పరిష్కరించకుండా కాలయాపన చేస్తూ విద్యార్థులకు సరైన మెటీరియల్ అందించకుండా గిరిజనవిద్యను నిర్లక్ష్యం చేస్తున్నారని ,ఇప్పటికైనా ఉపాధ్యాయ సంఘాల సమన్వయంతో గిరిజన విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు రేగ పాపయ్య, సుబ్బారావు, వాసం,వీరస్వామి ఇరుప దేవేందర్, మద్దెల సారయ్య నాయకులు పాల్గొన్నారు.

Printed And Published By Bakka Ravinder,on Behalf of Daily Report Publications And broadcasting News, Sangareddy Municipality, Ganesh Nagar HNo 3-11/ Sangareddy District Telangana state , Editor. B. shirisha print code TELTEL.2019/082422 , Cell 8501919707